## నేరాల నియంత్రణకు సిసి కెమేరాలు దోహదం : మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



సీసీ కెమెరాలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 19, ప్రభాత వార్త:** నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. ప్రతాప సింగారంలో రూ. 55 వేలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం మాజీ ఎమ్మెల్యే ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.కొండల్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి, స్థానిక నాయకులు అబేదా బేగం, నత్తి కృష్ణా, బి.కుమార్, కందుల కుమార్, ప్రభాకర్, బాల్‌రాజు, వినోద్ రెడ్డి, చంద్రమౌళి పాల్గొన్నారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
# వార్త

## బాధితునికి ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



రెండున్నర లక్షల ఎల్‌ఓసి అందజేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**యాచారం, జనవరి 19, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల అండగా నిలుస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం నక్కర్త మేడిపల్లి గ్రామానికి చెందిన గడ్డం లక్ష్మయ్య అనారోగ్యం వైద్యం కోసం ఆసుపత్రిలో చేరగా మాజీఎంపీ టీసీ మోటా శ్రీశైలం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని సంప్రదించగా స్పందించిన ఎమ్మెల్యే రెండున్నర లక్షల ఎల్ఓసి అందజేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బెత జంగయ్య, యువజన కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం జయప్రకాష్, మాజీ వార్డు సభ్యులు సంఘం మల్లేష్, యూత్ అధ్యక్షులు ముంత గణేష్, ఎరుకలి చింటూ గౌడ్, బండ రాజు, మక్కపల్లి మహేష్, అర్జున్, బాధితుని కుటుంబ సభ్యులు గడ్డం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి రేషన్‌కార్డులు

### గ్రామ,వార్డు సభల్లోనూ దరఖాస్తుల స్వీకరణ

### రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

### మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 19, ప్రభాతవార్త**

అర్హులందరికి రేషన్‌కార్డులు అందజేస్తామని, రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, గ్రామసభల్లోనూ రేషన్‌కార్డుల కోసం ధరఖాస్తులు తీసుకోవటం జరుగుతుందని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డుకు సంబంధించి అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి కార్డులను అందజేస్తామన్నారు. గ్రామసభల్లో, వార్డు సభల్లో ప్రజాపాలన సేవా కేంద్రాల్లో ధరఖాస్తులు సమర్పించినా వాటిని పరిశీలించి అర్హులకు రేషన్‌కార్డులు జారీ చేస్తామని అన్నారు. ప్రజాపాలన ఫారముల తో పాటు ఇచ్చిన ధరఖాస్తులను కూడ పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయిన వారు కొత్త కార్డు కావాలని తీసుకున్న ధరఖాస్తును కూడ పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను కూడ పరిశీలిస్తామని కలెక్టర్ అన్నారు. ఇది వరకు ఎపుడు కూడ ధరఖాస్తు సమర్పించకపోయినా గ్రామసభల్లో, వార్డు సభల్లో వచ్చె అధికారులకు ధరఖాస్తులు ఇవ్వాలని కలెక్టర్ గౌతమ్ జిల్లా ప్రజలకు సూచించారు.

## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

### -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డు అందజేస్తామని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మేరకు రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేస్తామని కలెక్టర్ అన్నారు. గ్రామ సభల్లో, వార్డుల్లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజాపాలన ఫారములతో పాటు ఇచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలిస్తామని అన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించకపోయినా గ్రామాలు, వార్డుల్లోకి వచ్చే అధికారులకు ప్రజలు తమ దరఖాస్తులు ఇవ్వాలని ఆయన సూచించారు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుని ప్రజా పాలన ఆన్ లైన్ లో రాని వారు గ్రామ సభల్లో, ప్రజా పాలన సేవ కేంద్రాల్లో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.

## క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

**షాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డి అన్నారు. షాబాద్ మండలంలోని నాగర్ కుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మల్లీ మహేష్ తన తండ్రి జంగయ్య జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ కు ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి హాజరై ప్రథమ బహుమతి షాబాద్ జట్టుకు రూ.10000 రెండవ బహుమతి నాగర్ కుంట జట్టుకు రూ.5000 అందజేశారు. కార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి ,కిషోర్ నాయక్, దయాకర్, రఫీక్, రమేష్, వెంకటయ్య, సాయి జలీల్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో సిపిఐ శతవార్షికోత్సవ బహిరంగ సభ

### ఎర్రజెండాలతో సిపిఐ శ్రేణుల భారీ ర్యాలీ

### సమస్యల పరిష్కారానికి పోరాటాలు. ఉద్యమాలు చేయాలి

### రాష్ట్ర సిపిఐ కార్యవర్గసభ్యులు వి.ఎస్.బోసు పిలుపు




మాట్లాడుతున్న రాష్ట్ర సిపిఐ కార్యవర్గసభ్యులు వివిఎస్ బోస్,పాల్గొన్న జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, పలువురు నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 19, ప్రభాతవార్త**

సిపిఐ వంద సంవత్సరాల పూర్తి సందర్భంగ మేడ్చల్ జిల్లా పరిధిలోని జవహర్‌నగర్‌లో భారీ బహిరంగసభ, సిపిఐ శ్రేణుల ర్యాలీ ఘనంగ జరిగింది. ఆదివారం మేడ్చల్ జిల్లాలోని జవహర్‌నగర్‌లో సిపిఐ వంద సంవత్సరాల పూర్తి సందర్భంగ సిపిఐ శ్రేణులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఆ తరువాత బహిరంగసభను నిర్వహించారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు వి.ఎస్.బోసు మాట్లాడుతూ ఇక కార్మిక రాజ్య సాధనకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఏర్పడి వంద సంవత్సరాలు నిండిన సందర్భంగ ఎర్రజెండా పండుగను పార్టీ శ్రేణులు జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి సిపిఐ దేశవ్యాప్తంగ వంద ఏళ్లుగా ఎన్నో పోరాటాలు,ఉద్యమాలు నిర్వహిస్తూ వస్తుందని, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని సిపిఐ మొట్ట మొదలు డిమాండ్ చేసింది కమ్యూనిస్టు పార్టీనే అని అన్నారు. దేశంలో, తెలంగాణలోనూ భూములు పంచిన ఘనత సిపిఐదేనన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు సిపిఐ తీర్మాణం చేయటమే కాకుండ పోరాటంలోనూ భాగస్వామ్యం అయిన పార్టీ సిపిఐ అని అన్నారు. బిజెపి దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి పబ్బం గడుపుతుందని ఆయన ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగ కమ్యూనిస్టు శ్రేణులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని విఎస్ బోస్ అన్నారు. సిపిఐ చేసిన పోరాటాలను, ఉద్యమాలను ఆయన వివరించారు. ఈ బహిరంగసభలో జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, సహాయ కార్యదర్శులు ఉమామహేశ్, దామోదర్‌రెడ్డి, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు శంకర్, దశరథ, సహదేవ్, జంగయ్య, శంకర్‌రావు, యాదగిరి, లక్ష్మి, స్వరూప, రాజేశ్వరి, ప్రవీణ్, నాయకులు రాములుగౌడ్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఘట్టుమైసమ్మ జాతర

## పోటెత్తిన భక్తజనం
## ప్రముఖుల ప్రత్యేక పూజలు



ఘట్‌కేసర్ ఘట్టుమైసమ్మ జాతరలో పాల్గొన్న భక్తులు (తల్లిని దర్శించుకున్న మంత్రి వెంకట్‌రెడ్డి)

**ఘట్‌కేసర్, జనవరి 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం శ్రీఘట్టుమైసమ్మ జాతర ఘనంగా జరిగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో మైసమ్మగుట్ట ప్రాంతం జనసంద్రంగా మారింది. మైసమ్మ తల్లి దర్శనానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు బారులు తీరారు. ప్రతియేటా సంక్రాంతి పండుగ తర్వాత వచ్చే ఆదివారం ఘట్టుమైసమ్మ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, తెలంగాణ పిసిబి సభ్యులు మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, పీర్జాదీగూడ మేయర్ అమర్‌సింగ్, మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, పోచారం చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ ఈఓ భాగ్యలక్ష్మి వారిని శాలువాలతో సన్మానించారు. కొండపైన ఉన్న ముగ్గురు అమ్మవార్లు గట్టుమైసమ్మ, మహంకాళీ, కరకాళమ్మలకు బోనాలు సమర్పించడానికి ఉదయం నుంచే మహిళలు బారులు తీరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్ బోనం తీసుకువచ్చి అమ్మవారికి నైవేధ్యం సమర్పించారు. రంగంలో అమ్మవారి భక్తుడు మైసమ్మతల్లి పూనకంతో భవిష్యవాణి వినిపించారు. రంగం ఘట్టం వద్ద ఏలాంటి గొడవలు జరగకుండా సీఐ పరశురాం గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. రంగం అనంతరం బలిగంపను ఊరేగించగా యువకులు పోటిపడి నైవేధ్యాన్ని దక్కించుకొని తమ పొలాల్లో చల్లుకున్నారు. ఘట్‌కేసర్, బొక్కొనిగూడ, శివారెడ్డిగూడ, ఘణాపూర్ తదితర గ్రామాల భక్తులు బోనాలను డప్పుశబ్దాలు, శివసత్తుల పూనకాల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి నైవేధ్యం సమర్పించారు. హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్లగొండ, మేడ్చల్ జిల్లాల నుంచికూడా పెద్దసంఖ్యలో భక్తులు జాతరకు వచ్చారు. మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి పర్యవేక్షణలో ఆలయం వద్ద పోలీస్ కేంద్రంలో ఉండి బందోబస్తును పర్యవేక్షించారు. మహిళా భక్తులు బారులు తీరి అమ్మవారికి బోనాల నైవేధ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్లు పలుగుల మాధవరెడ్డి, నానవత్ రెడ్డియానాయక్, ఘట్‌కేసర్ మాజీ ఎంపిపిలు బండారి దాసుగౌడ్, బండారి శ్రీనివాస్‌గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, మాజీ వైఎస్ ఎంపిపి కొత్త చక్రపాణిగౌడ్, బిజెపి రూరల్ జిల్లా అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, అర్బన్ జిల్లా కన్వీనర్ ఎస్.మల్లారెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, కౌన్సిలర్లు బండారి అంజనేయులు, చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, కొమ్మిడి అనురాధ, కడుపొల్ల మల్లేశ్, మేకల పద్మారావు, షేక్‌జహంగీర్, కుతాడి రవీందర్, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్‌కుమార్, సినినటుడు పోసాని కృష్ణమురళీ, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, కాంగ్రెస్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలుయాదవ్, తూంకుంట మున్సిపల్ అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, పోచారం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పవన్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, సొసైటీ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసిలు సగ్గు అనిత, మేకల నర్సింగ్‌రావు, కొమ్మిడి శోభారాణి, మాజీ ఉపసర్పంచ్ ఆర్.యాదగిరియాదవ్, కె.దామోదర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు కొంతం రాంరెడ్డి, బొక్క ప్రభాకర్‌రెడ్డి, బొక్క జంగారెడ్డి, కొరుబోతు నాగరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, ఆయా పార్టీల నాయకులు పన్నాల కొండల్‌రెడ్డి, కెఎల్‌జి.ప్రసాద్, బర్ల రాధాకృష్ణ, పి.మల్లిఖార్జున్‌రాజు, కొంతం శంకర్‌రెడ్డి, బొక్క శ్రీనివాస్‌రెడ్డి, సాయిచరణ్‌రెడ్డి, అల్లం శంకర్, బొక్క కృష్ణారెడ్డి, బొక్క విష్ణువర్దన్‌రెడ్డి, సిహెచ్.లింగ ంయాదవ్, వీరేశం, కె.మాధవరెడ్డి, రొడ్డ యాదగిరి, రఘు, మానుక కుమార్, వి.పవన్‌నాయక్, విజయ్, అనిల్‌గౌడ్, లాలయ్య, కులసంఘాల నాయకులు, దేవాదాయ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎంపీ రాజేందర్



అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

# క్షేత్రస్థాయి పరిశీలన త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



క్షేత్రస్థాయి సర్వేను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయ న్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదివారం పరిశీలించారు. వికారాబాద్ మండలం, పూడూర్ మండలం, పూడూర్, ధన్నారం గ్రామాలలో సర్వే బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హుల ు గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ది చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులను అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ లక్ష్మినారాయణ, ఎంపీడిఓ సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



వికారాబాద్ బేకరి యజమానిని అదుపులోకి తీసుకున్న వికారాబాద్ పోలీసులు



ధారూరు బేకరీ యజమాని సచిన్ ను అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

## కల్తీ ఆహార పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి

**వికారాబాద్/ధారూరు, ప్రభాతవార్త:** ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే విధంగా కల్తీ ఆహార పదార్థాలను విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి హెచ్చరించారు. ఆదివారం నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, ఎస్ఐ ప్రశాంత్‌వర్ధన్, సిబ్బంది వికారాబాద్ పట్టణంలోని కేక్, బేకర్స్,ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెంగళూరు అయ్యాంగార్ బేకరీలలో దాడులు నిర్వహించారు. గడువు ముగిసిన, అపరిశుభ్రంగా ఉన్న, సింతటిక్ ఫుడ్ కలర్స్ కలిపినా బేకరీ ఐటమ్స్ పట్టుకొని సిజ్ చేయడం జరిగింది. కేక్, బేకరీ యజమాని మనష్, ధారూర్ లోని బెంగళూరు అయ్యాంగార్ బేకరీ యజమాని సచిన్ లను అదుపులోకి తీసుకోని ఆయా పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదు చేయించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. టాస్క్ ఫోర్స్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు ఇట్టి దాడులు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ప్రజల ప్రాణాలకు ముప్పు కల్గించే కల్తీ, కెమికల్ కల్పిన ఆహార పదార్థాలు అమ్మిన, వాటిని ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు బయటి పదార్థాలు కొనే ముందు, తినే ముందు అవి కల్తీవా, ఏదైనా కిమికల్ కలిసిందా అని గ్రహించాలని, ఎవరికైనా అనుమానం వస్తే నేరుగా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ ఆంజనేయులు సంప్రదించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# గ్రామాల్లో క్రీడలతోనే యువతలో ఐక్యత

### మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం





**మొయినాబాద్, జనవరి 19,ప్రభాతవార్త :** గ్రామాల్లో ఉన్న యువతలో క్రీడలతోనే ఐక్యత ఎర్పడుతుందని, అది గ్రామమంతా లీగ్‌మ్యాచ్‌లను ఏర్పాటుచేయడం ద్వార గ్రామంలోని ప్రతి ఒక్కరికి ఒక్కరు టీమ్‌గా ఉండి అందరు ఎకమౌతారని మాజి ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు, మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలో గత రెండు వారాలుగా జరుగుతున్నటువంటి జి.ఎస్.ఆర్. ఎస్‌పిఎల్ సీజన్ 3 ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న గ్రామ యువ నాయకులు బిజెపి మండల కార్యాదర్శి గుమ్మాల సీతారాంరెడ్డి పట్ల మాజి ఎమ్మెల్యే రత్నం హర్షం వ్యక్తం చేశారు, గ్రామంలో ఉన్న యువతను ఏకదాటిపైకి తెచ్చి యువకుల్లో క్రీడా స్పూర్తిని నింపుతు క్రికెట్ టోర్నమెంట్ సీజన్‌లగా 3డో సీజన్ వరకు సొంతంగా ట్రోఫీలు, విన్నర్‌లకు 20 వేలు, రన్నర్‌కు 10వలే ఆర్దిక బహుమతులు, అందజేస్తున్న సీతారాం రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు, ఈ సందర్భంగా క్రికేట్ ఆటగాల్లను ఉద్దేశించి మాజి ఎమ్మెల్యే రత్నం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువకులు క్రీడా స్పూర్తిని పెంపోందించుకోవాలని, క్రీడలతో మధ్యనికి, ఇతర వ్యసనాలకు అలవుట్లు చేసుకొకుండా, మంచి ఆరోగ్యం, శారీరక ఎదుగుదలకు క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు, యువకులు క్రీడల్లో ఇంకా మంచిగా రాణించాలని, గ్రామ స్దాయి నుండి ఇంకా ఉన్నత స్దాయికి వెళ్లి పుట్టిన ఊరుకు, కన్నవారికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు, సీజన్3 ప్రీమియర్ క్రికేట్ లీగ్ టోర్నమెంట్‌లో సురంగల్ గ్రామ స్దాయిలో 6 క్రికేట్ జట్లు పాల్గోన్నాయి, అందులో నుండి ఫైనల్‌కు చేరిన హైద్రాబాద్, గుజారత్ జట్లు ఫైనల్లో ఓరాఓరిగా గెలువు కొసం పోరాడగా హైద్రాబాద్ జట్టు విజేతలుగా నిలిచింది, గుజారాత్ జట్టు రెండో విజేతగా నిలిచింది, హైద్రాబాద్‌జట్టుకు ఈ టోర్నమెంట్ స్పాన్సర్ గుమ్మాల సీతారాం రెడ్డి, విన్నర్‌కు 20 వేల చెక్కును, ద్వితీయ బహుమతిగా నిలిచిన గుజరాత్ జట్టుకు 10 వేల చెక్కులను విన్నర్ రన్నర్ ట్రోపీలను ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిలుగా వచ్చిన బిజెపి పార్టీ మాజి ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, బిజెపి కౌన్సిల్ మెంబర్ చన్‌వెల్లి ప్రభాకర్ రెడ్డి, వారి చేతులమీదుగా బహుమతులను అందజేశారు, ఈ సందర్భంగా ముఖ్యఅతిధిలు మాట్లాడుతూ యువకులు క్రీడలను అలువాటుగా మార్చుకోవాలని ప్రస్తుత పరిస్దితిలో క్రీడలు అన్ని వయుసులవారికి శారీరకకంగా ఆరోగ్యంగా ఉండ దానికి ఎంతో అవసరమన్నారు, ప్రతీ రోజు క్రీడలు అలవాటుగా చేసుకొవాలని విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు, క్రికేట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి యువతను క్రీడలవైపు నడుపుతున్న సీతారాం రెడ్డి పట్ల పలువురు పెద్దలు, గ్రామస్దులు ప్రశంసలు కురిపించారు, ఈ కార్యాక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మాధపూరం శ్రీకాంత్, బిజెపి కోశాధికారి ప్రభు యాదవ్, బిజెవైయం సెల్ కన్వీనర్ ప్రశాంత్ గౌడ్, వినయ్ రెడ్డి, రాజు యాదవ్, బోర్ర జగన్, నారం రెడ్డి, ఆర్‌కె. టెంట్‌హౌజ్ పాశం బాల్‌రాజ్, గౌతం రెడ్డి, అంజన్ కుమార్ జ్ఞానేశ్వర్, కన్నా, శ్రీనివాస్, వినోద్, మల్లేష్ యాదవ్, అనీల్ ప్రశాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అతీఫ్, అధిల్, సాయిరెడ్డి, మల్లేష్ గౌడ్, సందీప్ రెడ్డి, వనన్ రెడ్డి, సురేష్ యాదవ్, తధితరులు పాల్గోన్నారు,

## కోత్వాల్‌గూడలో వైభవంగా మల్లన్న జాతర



**శంషాబాద్ జనవరి 19. ప్రభాతవార్త** శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కోత్వాల్ గూడ లొ మల్లన్న జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా జరిగే జాతర ఉత్సవాలలో భాగంగా జరిగిన మల్లన్న జాతర. కళ్యాణోత్సవంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . కోత్వాలు కూడా తో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పగడాల లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్. మాజీ జడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్. నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ . మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి. వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్. కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిరాజ్, , సంజయ్ యాదవ్. తోకల మురళి యాదవ్. పోతుగంటి దయానంద్ , గ్రామ ప్రముఖులు రామచంద్ర యాదవ్ అల్వాల్ అంజయ్య. కర్ణం జ్ఞానేశ్వర్ యాదవ్. నరేందర్ యాదవ్. రాజు యాదవ్. గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్. కర్ణం జగదీశ్వర్ యాదవ్. పగడాల సిద్దేశ్వర గౌడ్. లింగమయ్య యాదవ్. లింగం యాదవ్. బాబుల్ యాదవ్. గుర్రంపల్లి కృష్ణ యాదవ్ కర్ణం శ్రీనివాస్ యాదవ. కొత్త కాపు రాజిరెడ్డి . ప్రవీణ్ యాదవ్. మహేష్ యాదవ్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



పోస్టర్ ఆవిష్కరించిన ఎన్నారై డాక్టర్ సతీశ్ కత్తుల

## 27 నుంచి తెలంగాణ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్

**హైదరాబాద్, జనవరి 19 ప్రభాతవార్త :** తెలంగాణ జిల్లాల అండర్ 17 టీ20 క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 27 నుంచి ఆరంభం కానుంది. హైదర్‌గూడలోని తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ) వ్యవస్థాపక అధ్యక్షులు, శాట్ మాజీ చైర్మెన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఎన్నారై వైద్యులు నాథ రమణమూర్తి గోకుల, శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పోస్టర్‌ను ప్రముఖఅంకాలజిస్ట్, భారత సంతతి అమెరికా వైద్యుల సంఘం అధ్యక్షుడు సతీశ్ కత్తుల ఆవిష్కరించారు. తెలంగాణ జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధి చెందాలని, ఈ టోర్నమెంట్ నిర్వహణతో ప్రతిభావంతులైన క్రికెటర్లు వెలుగులోకి రానుండటం అభినందనీయమని ఈ సందర్భంగా సతీశ్ కత్తుల అన్నారు. అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 'ఈ టోర్నమెంట్‌లో ఉమ్మడి 9 జిల్లాలు సహా టీడీసీఏ ఎలెవన్ జట్లు పోటీపడుతున్నాయి. టోర్నమెంట్‌లో ప్రతిభ చూపిన క్రికెటర్ల నుంచి మూడు జట్లను తయారు చేస్తాం. మార్చి మూడో వారంలో అమెరికా క్రికెట్ అకాడమీ జట్టు ఇక్కడికి రానుంది. తెలంగాణ ఉమ్మడి జిల్లాల జట్లు, అమెరికా క్రికెట్ అకాడమీ జట్టుతో పోటీపడనున్నాయి. అంతర్జాతీయ స్థాయి పోటీతత్వం అనుభవం తెలంగాణ గ్రామీణ క్రికెటర్లకు దక్కనుంది' అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం ఖమ్మం, నాగర్‌కర్నూల్ జిల్లాల కన్వీనర్లు మహ్మద్ మతీఫ్, సురేందర్ రెడ్డి సహా కుమారస్వామి, బసివి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

### చిలుక మధుసూదన్ రెడ్డి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న చిలుక మధుసూదన్ రెడ్డి

**అబ్దుల్లాపూర్మెట్, జనవరి 19 ప్రభాతవార్త:** అనాజ్‌పూర్ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ఏపీఎల్10 అనాజ్‌పూర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్-10 బహుమతుల ప్రదానోత్స వ కార్యక్రమం అనాజ్ పూర్ గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో విజేతలుగా నిలిచిన టీఎస్జి టీమ్, ద్వితీయ స్థానంలో గెలిచిన ఓంసాయిరాం టీమ్‌లకు బహుమతులు, నగదును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ బహుమతి స్పాన్సర్స్ తాటిపల్లి విష్ణు గౌడ్, ఎర్కలి బాలకృష్ణ గౌడ్, బ్యాక్ గ్రౌండ్ సపోర్ట్ కండెగాని మహేందర్, కండెగాని చంద్రబాబు, గ్రౌండ్ క్లినింగ్ స్పాన్సర్ యెర్పుల భాను, స్పాన్సర్స్ గుర్జని మురళీ గౌడ్, యెర్పుల సమయ్య, కె వెంకట్‌రెడ్డి, ఉప్పుల సురేష్, టీమ్ స్పాన్సర్స్ ఇ మహేందర్, ఏమ్ కరుణాకర్ రెడ్డి, కె.వంశీ, టి నవీన్ గౌడ్, ఎస్ శంకర్, ఆర్ వినోద్, అనాజ్ పూర్ ప్రీమియర్ లీగ్ -10 నిర్వాహకులు మహేష్,హరికృష్ణ, సురేష్,సోనూ,సన్నీ,నరేష్, క్రీడాకారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బిజెపి హయాంలోనే దేశం అభివృద్ధి



రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్యను కలిసిన చార్మినార్ బిజెపి నాయకులు

**చార్మినార్, జనవరి 19 ప్రభాతవార్త :** బిజెపి రాజ్యసభ సభ్యులు ఆర్. క్రిష్ణయ్యను ఆదివారం చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. బిజెపి మాజీ మైనార్టీ మోర్చ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ,తెలంగాణ ఓబిసి మోర్చ అధికార ప్రతినిధి అణుగంటి రాజు నేధ, బిజెపి నాయకులు సయ్యద్ నజాఫా అలీ షౌకర్‌తో పాటు పలువురు రాజ్య సభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్యను శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ మాట్లాడుతూ బిజెపి హయాంలోనే దేశం అన్ని రంగాలలోను పురోగతిని సాధించిందని తెలిపారు.

## ఆకట్టుకున్న సంగీత విభావరి

**చిక్కడపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:** పాట, సంగీతం ద్వారా మనిషి ఆయురారోగ్యాలతో ఉండవచ్చని వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు అన్నారు. ఆదివారం రాత్రి చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలో రసరాగవాహిని ఆధ్వర్యంలో 'సంగీత విభావరి' కార్యక్రమం నిర్వాహకులు పొన్నపల్లి రవిశంకర్, కామేశ్వరి ఆధ్వర్యంలో సంగీత విభావరి జరిగింది. ఈ సందర్భంగా గాయనీ గాయకులు చిదంబరశాస్త్రి, శ్రీనివాసమూర్తి, రాజ్యలక్ష్మి, సీతామహాలక్ష్మి, రాజశ్రీ, కనకదుర్గ, కృష్ణ మోహన్, రామచంద్రమూరినత, దివాకర్, లక్ష్మీప్రసూన, వాణిమోహన్, పద్మ, సువర్చల, ప్రసాద్, ప్రసూన, శశికళ, భార్గవి, లక్ష్మీ తదితరులు అద్భుతంగా గానం చేశారు. డాక్టర్ వంశీ రామరాజు తాను ఘంటసాలకు గుడి కట్టించానని, వికలాంగులకు వేగేశ్న ఫౌండేషన్ ద్వారా విశేషంగా సేవలను అందిస్తున్నానన్నారు. త్యాగరాయ గానసభ ఎన్టీఆర్, ఎఎన్నార్, బిస్మిల్లాఖాన్, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, హేమామాలిని తదితర మహనీయులు సత్కారాలు పొంది నడయాడిన ప్రదేశమని, అటువంటి వేదికపై కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలకు సంగీతం, పాటలను పాడడంలో శిక్షణ ఇప్పించాలని, ఎంతో గౌరవం ఉంటుందన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న వంశీ రామరాజు, పొన్నపల్లి రవిశంకర్, కామేశ్వరి, గాయనీ గాయకులు

# కోర్టు కేసులున్న స్థలాల క్రయవిక్రయాలు చెల్లవు



ధర్నా చేస్తున్న ఐలాపూర్ రాజగోపాల్ నగర్ అసోసియేషన్ నాయకులు

**ధర్నాచౌక్, జనవరి 19, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం, ఐలాపూర్‌పరిధిలోని రాజగోపాల్‌నగర్‌లోని సర్వే నెంబర్ 119 నుండి 220 వరకు దాదాపు 408 ఎకరాల భూమి కోర్టు కేసులో ఉన్న కారణంగా ఆ స్థలాలకు సంబంధించి క్రయవిక్రయాలు చెల్లవని ఐలాపూర్ రాజగోపాల్‌నగర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.లక్ష్మీ నారాయణ స్పష్టం చేశారు. ఆదివారం ఐలాపూర్ రాజగోపాల్‌నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు, ప్లాట్ యజమానులు ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కోర్టు కేసు పరిధిలోఉన్న స్థలాల రిజిస్ట్రేషన్లు, కొనుగోళ్లు నిషేధితం, అటువంటి స్థలాలు ఎవరైనా కొనుగోలు చేసినా, అమ్మినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. 40 ఏళ్లకు ముందు లేఅవుట్ లోని ప్లాట్లను తామంతా కొనుగోలు చేశామని, ఇటీవల కొందరు స్థానిక నాయకులు తప్పుడు పత్రాలు సృష్టించి, కొంత భూమిని కబ్జాచేశారని ఆరోపించారు. కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా కొందరు నాయకులు సర్వే నెంబర్లు మార్చేసి, తప్పుడు పత్రాలు సృష్టించి, తక్కువ ధర ఆశచూపిస్తూ అమాయక ప్రజలకు కట్టబెడుతున్నారని అన్నారు. కొందరు అధికారులు ధనదాహంతో అక్రమంగా రిజిస్ట్రేషన్‌లు, ఇంటి పర్మిషన్లు, నల్లా కనెక్షన్‌లు, డ్రైనేజి అనుమతులు ఇస్తున్నారని, ఇవన్నీ న్యాయస్థానం దృష్టిలో ఉన్నాయని హెచ్చరించారు. నోటరీ రిజిస్ట్రేషన్లు, జీపీఏ వంటి డాక్యుమెంట్లు సేల్‌డీడ్‌తో సమానం కావని, అవి యజమాని హక్కులను బదిలీ చేయవని సుప్రీంకోర్టు సైతం స్పష్టం చేసిందని గుర్తు చేశారు. గతంలో ఈ లేఅవుట్‌లో అక్రమనిర్మాణాలపై అసోసియేషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారని తెలిపారు. ఐలాపూర్ రాజగోపాల్‌నగర్ లేఅవుట్‌లో కోర్టు పరిధిలో ఉన్న సర్వే నెంబర్ల స్థలాలను ప్రజలెవరూ కొనటం కానీ, కట్టడాలు చేపట్టటం కానీ చేయవద్దని, లోకల్ మాఫియా నాయకుల్ని నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.సందీప్‌కుమార్,కోశాధికారి కె.రమేష్, ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్,కార్యదర్శి మాధవి, కార్య నిర్వాహక కార్యదర్శి బి.సుదర్శన్ పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల లబ్దిదారుల ఎంపికకు

## రేపటి నుంచి వార్డు సభలు : కమిషనర్ సాబేర్ అలీ

**నిజాంపేట్, జనవరి 19, ప్రభాతవార్త** ఇందిరమ్మ ఇళ్లు, రేషన్కార్డుల జారీ కోసం అర్హులైన వారి ఎంపిక కార్యక్రమంలో భాగంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు ఆయా డివిజన్లలో జరిగే వార్డు సభల్లో మేయర్, డిప్యూటీ మేయర్, స్థానిక కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ నెల 21నుంచి 24 వరకు ప్రతిరోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12వరకు, మధ్యాహ్నం 1నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండు విడతలుగా గ్రామసభలు కొనసాగుతాయని కమిషనర్ పేర్కొన్నారు.

**21న వార్డు సభలు జరిగే ప్రాంతాలు..**

ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు క్రాంతినగర్ కమ్యూనిటీహాల్, మంజీరా ఓవర్హెడ్ వాటర్ ట్యాంక్ సమీపంలోని శిల్పపార్కు, ఎన్ఎంసీ కార్యాలయం సమీపంలోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, ఎన్టీఆర్‌నగర్ 191 బస్తీ దవాఖానా, మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పంచతత్వ పార్కు, మోర్ స్టోర్ వెనుకగల శ్రీశ్రీపార్కు సీనియర్ సిటిజన్ ఆఫీస్, ఓవర్లాప్ అంగన్వాడి స్కూల్, శ్రీబాలాజీ టవర్స్, ఆదిత్య లాగూన్ ప్రాంతాల్లో వార్డు సభలు ఉంటాయని తెలిపారు.

**22న వార్డు సభలు జరిగే ప్రాంతాలు..**

ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు భవ్యాస్ క్లబ్ హౌస్, కేటీఆర్ కాలనీ పార్కు, జేఎన్ ఎన్ఎయూఆర్ఎం ఫేజ్1, నల్లపోచమ్మ టెంపుల్, మధ్యాహ్నం 1నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎల్లమ్మ టెంపుల్ సమీపంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్, బస్తీ దవాఖానా, నారాయణ రెడ్డికాలనీ కమ్యూనిటీ హాల్, రాజీవ్ గాంధీనగర్ రోడ్డు నెంబర్ 6 పోచమ్మ టెంపుల్ సమీపంలో వార్డు సభలు కొనసాగుతాయన్నారు.

**23న జరిగే ప్రాంతాలు..**

ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కౌసల్యకాలనీ చిల్డ్రన్స్ పార్కు సమీపంలో, బాచుపల్లి వార్డు కార్యాలయం, సాయినగర్ బస్తీ దవాఖానా, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, మధ్యాహ్నం 1 నుంచి 4 గంటల వరకు వినాయక చిల్డ్రన్స్ పార్కు, ఇందిరానగర్ విలేజ్, ప్రగతినగర్ జెడ్పిహెచ్ఎస్, సాయి విలేజ్ పార్కింగ్ ప్రాంతాలు.

**24న జరిగే ప్రాంతాలు...**

ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎన్టీఆర్ పార్కు, బండారి లేఅవుట్ రోడ్డు నెంబర్78లోని లైబ్రరీ, బ్లాక్1 వినాయక షెడ్డు, బ్లాక్ 94 అంగన్‌వాడీ సెంటర్, మధ్యాహ్నం 1 నుంచి 4 గంటల వరకు ప్రశాంతిల్స్ పార్కు, నిజాంపేట్ వార్డు ఆఫీస్, శ్రీరామకుంట సమీపంలోని రామాలయం, బ్లాక్ 54 సమీపంలోని చిల్డ్రన్స్ పార్కు ప్రాంతాల్లో గ్రామసభలు కొనసాగుతాయని కమిషనర్ తెలిపారు.

## కనీస సదుపాయాల కల్పనకు కృషి

### కౌన్సిలర్

**హయత్‌నగర్, జనవరి 19 ప్రభాతవార్త:** వార్డుపరిధిలోని అన్ని కాలనీల్లో కనీస సదుపాయాలను కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ చల్లారి మురళీధర్‌రెడ్డి అన్నారు. వార్డుపరిధి లక్ష్మారెడ్డి పాలెంలోని సూర్యవంశికాలనీ, శ్రీనగర్‌కాలనీ, మల్లికార్జుననగర్ కాలనీలో సుమారు 30 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్లు, డ్రైనేజీ పనులకు ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమస్యల తీవ్రతను బట్టి నిధులను కేటాయిస్తూ అభివృద్ధి పనులను పూర్తిచేస్తున్నట్లు వివరించారు. త్వరలోనే తమ పదవి కాలం పూర్తవుతుందని... పదువులు ఉన్నా లేకున్నా ప్రజలకు నిత్యం అందుబాటులోఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. శివారు మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయనున్న నేపథ్యంలో ఇళ్ల అనుమతులు, తాగునీటి కనెక్షన్లను వేగవంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

### ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

**ముషీరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు ఇవ్వవలసిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం దోమలగూడలోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై నర్సి రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్ల చెల్లింపులు వాయిదా వేయటం కోసం ఉద్యోగ విరమణ వయస్సు పెంచాలని ప్రభుత్వం ఆలోచన చేయటం సరికాదని, తక్షణమే ఆ ప్రతిపాదన విరమించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి, సంఘాలతో చర్చించి, జులై 2023 నుండి అమలు చేయాలని, బకాయి పడిన నాలుగు వాయిదాల కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం విద్యకు కేటాయించాలని, ఎన్ఈపీ 2020 ని రద్దు చేయాలని, జాతీయ పెన్షన్ పథకాన్ని రద్దుచేసి, పాతపెన్షన్ విధానాన్ని అమలుచేయాలని, పొదుపు మొత్తాలపై రాయితీని 5 లక్షలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానాలు చేసి, సమావేశంలో ఆమోదించారు. టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షులు చావ రవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఏ.వెంకట్, ఉపాధ్యక్షులు కే.జంగయ్య, కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, రాములు, జి.సమ్మారావు, కే.రంజిత్‌కుమార్, జి.నాగమణి, డి.సత్యానంద్, మల్లారెడ్డి, శ్రీధర్, రవికుమార్, రవిప్రసాద్‌గౌడ్, జ్ఞానమంజరి, సింహాచలం, వెంకటప్ప, యాకయ్య, ప్రధాన సంపాదకులు పి.మాణిక్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఫిబ్రవరి 7న వెయ్యి గొంతులు-

## లక్ష డప్పులుతో భారీ మహా ప్రదర్శన

**చిక్కడపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ "వెయ్యి గొంతులో లక్షడప్పులుతో భారీ మహా ప్రదర్శన నిర్వహించబోతున్నట్లు ముషీరాబాద్ నియోజవర్గం ఇంచార్జ్ రామారావు శ్రీనివాస్‌మాదిగ వివరించారు. ఎమ్మార్పీఎస్ ముషీరాబాద్ నియోజకవర్గం ఆధ్వర్యంలో రాంనగర్ డివిజన్ హరినగర్ బస్తిలో అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ మహనీయుల విగ్రహాల నివాళులర్పించిన అనంతరం రామారావు శ్రీనివాస్ మాదిగ. గండి కృష్ణ మాదిగ ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు గజ్జల రాజశేఖర్ మాదిగ, సీనియర్ నాయకుడు చిలక ఎల్లయ్య మాదిగ. తాండ్ర మురళీ మాదిగ. అమ్ముగూడెం దశరథ్ మాదిగ. ముచ్చనపల్లి రాములు మాదిగ, గజ్జల వినయ్ కుమార్ మాదిగ. ఇల్లందు ఎల్లయ్య మాదిగ. రోషన్ వినయ్ రావు మాదిగ. పాపిడి రాజమాదిగ. లక్ష్మీ గల్లా నర్సింగ్ రావు మాదిగ. తదితరులు పాల్గొన్నారు, ర్యాలీగా బస్తీలో తిరుగుతూ డప్పులు వాయిస్ వెయ్యి గొంతులు లక్ష డప్పులు భారీ మహా ప్రదర్శనను మాదిగలు, మాదిగ ఉప కులాలు బస్తీలో ప్రతి ఇంటి నుంచి ఒక్క డప్పు భుజాన వేసుకొని ఫిబ్రవరి 7న మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరగబోయే 1000 గొంతులు లక్ష డప్పులు భారీ మహా ప్రదర్శనని విజయవంతం చేద్దాం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.

## బార్ అసోసియేషన్ ఆఫ్ లేబర్‌కోర్టు క్యాలెండర్ ఆవిష్కరణ

**చిక్కడపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:** న్యాయవాదులు ప్రజలకు సత్వర న్యాయం అందించడానికి కృషిచేయాలని కేంద్ర కార్మికమంత్రిత్వ శాఖ డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ డి.శ్రీనివాసులు అన్నారు. బార్ అసోసియేషన్ ఆఫ్ లేబర్‌కోర్టు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రఘురామ్‌రెడ్డి, ఎం.మధుసూదన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ప్రాంతీయ లేబర్ కమిషనర్ సునీల్ కుమార్ సాహు, అసిస్టెంట్ లేబర్‌కమిషనర్ రాఘవేంద్ర, అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి.తిరుపతిరెడ్డి, వై.రంజిత్‌రెడ్డి, కోశాధికారి బి.కిరణ్‌కుమార్, కార్యవర్గసభ్యుడు రమేశ్ పాల్గొన్నారు.

## ఘనంగా బేతనియ బాప్టిస్టు చర్చి వార్షికోత్సవ వేడుకలు

**మలక్‌పేట, జనవరి 19 ప్రభాతవార్త :** క్రీస్తుజీవనం అందరికీ అదర్శమని... సహనం, ప్రేమ, కరుణ, శాంతి విలువలను ఏసుప్రభువు ప్రపంచానికి చాటారని హైదరాబాద్ యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ రెవెరెండ్ డా.జాయ్ చరియన్ అన్నారు. ముసా రాంబాగ్ కృష్ణతులసినగర్‌లోని బేతనియ బాప్టిస్టు చర్చి 19వ వార్షికోత్సవ వేడుకలను చర్చిఫాస్టర్లు రెవెరెండ్ సామ్యూల్‌బాబు బైరపోగు, శీలాడోరతి బైరపోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జాన్‌మోజన్, కిషోర్‌బాబు, ప్రశాంత్, సత్యా నందం, సుకుమార్, సుధీర్, ప్రియాంక, రమణ, లీన పాల్గొన్నారు.

# ప్రజా వీరుడు పండుగ సాయన్న జీవితం స్ఫూర్తిదాయకం

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి



జిల్లెలగూడ మినీ ట్యాంకు బండ్‌పై పండుగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, జనవరి 19 ప్రభాతవార్త:** అన్యాయాలకు, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజావీరుడు పండుగ సాయన్న జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగర శివార్లలో మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దబడుతున్న మహేశ్వరం నియోకవర్గంలోని బాలాపూర్ మండలం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌నున్న జిల్లెలగూడ చందన చెరువు కట్టపై ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన పండుగ సాయన్న భారీ విగ్రహం ఆవిష్కరణ ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సబితా ఇంద్రారెడ్డి చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్, మహేశ్వరం బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్, ముదిరాజ్ ప్రముఖులు నీలం మధు, బొర్ర జ్ఞానేశ్వర్ తదితరులతో కలిసి పండుగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం చెరువు కట్టపై ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ పండుగ సాయన్న జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన జీవిత చరిత్ర భవిష్యత్ తరాల వారికి కూడా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. చేవెళ్ళ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన, దొరలు, పెత్తందార్లకు వ్యతిరేకంగా పోరాడిన పండుగ సాయన్న జీవిత చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చాలని అన్నారు. కనుమరుగైన గొప్ప గొప్ప వీరుల చరిత్రలను సమాజానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణలో పండగ సాయన్న జయంతిని అధికారికంగా జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ల మేయర్లు ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, మీర్‌పేట్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి, మీర్‌పేట్ కార్పొరేటర్లు ఎద్ల మల్లేష్ ముదిరాజ్, గడ్డమీది రేఖ లక్ష్మణ్ ముదిరాజ్, పాలమూరి విజయలక్ష్మి రాజు ముదిరాజ్, స్థానిక కార్పొరేటర్ పోరెడ్డి పద్మ భాస్కర్‌రెడ్డి, స్థానిక ముదిరాజ్ సంఘం నాయకులు బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్, దయానంద్ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, దండు గణేష్ ముదిరాజ్‌లతో పాటు రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కర్రోళ్ళ చంద్రయ్య ముదిరాజ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మీర్‌పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, నాయకులు పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పాలపర్తి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**సరూర్‌నగర్, జనవరి 19 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలోని జిల్లెలగూడ చందన చెరువు సమీపంలో ఆదివారం సృష్టి ఆక్యుపంచర్ అండ్ నేచరోపతి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఆక్యుపంచర్ అండ్ నేచరోపతి వైద్య పరీక్షలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆక్యుపంచర్, నేచరోపతి వైద్యం ద్వారా ఎటువంటి మందులు లేకుండా కొన్ని రకాల జబ్బులను నయం చేసుకోవడం హర్షణీయమన్నారు. ఇలాంటి క్యాంపును నిర్వహించిన వారిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆర్.జ్ఞానేశ్వర్, కార్పొరేటర్లు అర్కల భూపాల్‌రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, ఎనుగుల అనిల్ యాదవ్, నాయకులు అర్కల కామేష్‌రెడ్డి, దీప్‌లాల్ చౌహాన్, సిద్దాల అంజయ్య, వంటేరు నర్సింహారెడ్డి, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సునీత బాలరాజ్, విజయలక్ష్మిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రజక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ఎల్.బి.నగర్, జనవరి 19 ప్రభాతవార్త:** చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సమితి రూపొందించన 2025నూతన సంవత్సరం క్యాలెండర్‌ను చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులకు గత ప్రభుత్వం 250 యూనిట్‌ల ఉచిత కరంట్, మోడరన్ దిబిగాట్లు, రజకులకు ఆత్మ గౌరవ భవనాలు మంజూరి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో దండు నిరంజన్, డివిజన్ అధ్యక్షులు యు. మల్లేష్, డి. రాకేష్,. బి.సంజయ్ కుమార్, జి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి : చింతల

**ఎల్.బి.నగర్, జనవరి 19 ప్రభాతవార్త:** కాలనీలలో పెండింగులో ఉన్న సమస్యలను ప్రణాళిక అబద్ధంగా పరిష్కరిస్తామని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ మమత నగర్ లో నూతన పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా నాగోల్ ఇన్స్పెక్టర్ సూర్యనాయక్, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌యాదవ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వాసులు ఉదయం వాకింగ్‌కి రోడ్ల పైకి వెళ్లకుండా అందరూ ఈ పార్కును వినియోగించుకోవాలని సూచించారు. కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి మొక్కలు వారు మొక్కలు నాటారు. కార్యక్రమంలో కాలనీ వాసులు శ్రీధర్, ప్రభావతి, సురేఖ, శ్రీనివాస్, రామ్మోహన్, శ్రీలత, మహేష్ శెట్టి, శ్రీనివాస్, బసవరాజు, సత్యం, గౌడ్ బీజేపీ నాయకులు నాగోల్ డివిజన్ అధ్యక్షులు పంగా శ్రీకాంత్, యశ్వంత్, శివకుమార్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**చార్మినార్, జనవరి 19 ప్రభాతవార్త :** విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 20వ తేదీ సోమవారం ఉదయం 10 నుంచి 12 గంటలు వరకు అసద్‌బాబానగర్,బహదూర్‌పుర ఒహెచ్ ఫీడర్ల పరిధులలో,పాతబస్తీ పటేల్ నగర్ ఫీడర్ పరిధిలో 10 నుంచి 12 గంటలు వరకు,గౌలిపుర ఫీడర్ పరిధిలో 12 నుంచి 2 గంటలు వరకు,ఛత్రినాక ఫీడర్ పరిధిలో 3 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

## శ్రీనగర్ ఎంపిని కలిసిన పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు

**చార్మినార్, జనవరి 19 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ నూర్‌ఖాన్ బజార్ ప్రాంతలో తెలంగాణ షియా యూత్ కాన్ఫరెన్స్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీనగర్ పార్లమెంట్ సభ్యులు(కాంగ్రెస్) ఆగా సయ్యద్ రుహుల్లా మెహది పాల్గొన్నారు. హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి రజా అలీ మీర్జాతో పాటు పలువురు శ్రీనగర్ ఎంపి ఆగా సయ్యద్ రుహుల్లా మెహదిని కలిశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ షియా యూత్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షులు సయ్యద్ హమీద్ హుస్సేన్ జాఫ్రీ,జాన్ బిన్ సాబేర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పోరాడి విజయం సాధించిన విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు

**సైఫాబాద్, జనవరి 19 ప్రభాతవార్త:** విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటు పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వ కుట్రలను భగ్నం చేస్తూ సంవత్సరాల తరబడి ప్రైవేటికరణకు వ్యతిరేకంగా పోరాడి కార్మికులు విజయం సాధించారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ అభినందించారు. ఈ స్టీల్ ప్లాంట్‌ను సొంతం చేసుకోవడానికి పథకం రచించిన అదానీ అశలు కార్మిక వర్గం అడియాశలు చేసిందని ఆయన అన్నారు. గత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఓడిపోయి కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా ప్లాంట్ అంశం దోలాయమానంలో ఉందని, ప్రస్తుత కేంద్ర మంత్రి కుమారస్వామి గత ఏడాది స్టీల్ ప్లాంట్‌ను సందర్శించి పోరాటం చేస్తున్న కార్మికులకు ప్లాంట్ ప్రైవేటుపరం కాదని ప్రకటించిన తరువాతే కార్మికులలో కొత్త అశలు చిగురించాయని చెప్పారు. ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వ విశాఖ స్టీల్‌ను ప్రైవేటు పరం చేయబోమని మంత్రి ప్రకటించడం ఇందుకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపి 11 వేల కోట్ల రూపాయలు ప్రకటించడం కార్మికవర్గంలో ఆనందం వెల్లివిరిసిందన్నారు. కార్మికులపోరాటానికి మద్దతుతెలిపిన రాజకీయ పార్టీలను, నాయకులను ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని ఆయన తెలిపారు.

## కెవిపిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**చిక్కడపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:** మార్క్స్ పూలే అంబేద్కర్ వంటి మహనీయుల మార్గదర్శి అని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవీపీఎస్) క్యాలెండర్ ఉందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్క్ లో వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు పివి. నిరంజన్ రెడ్డితో కలిసి ఆయన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ 20 ఏండ్లుగా కేవీపీఎస్ క్యాలెండర్ ముద్రించబడుతుందన్నారు. మహనీయుల చిత్రపటాలు వారి విలువైన నినాదాలతో నేటి తరం స్ఫూర్తి పొందే విధంగా క్యాలెండర్ ముద్రించడం అభినందనీయమన్నారు. కేవీపీఎస్ అట్టడుగు వర్గాల ఐక్యత కోసం కృషి చేస్తుందన్నారు సామాజిక న్యాయాన్ని సమాజానికి పంచడం మనుస్మృతి ఆధిపత్య బావజాలంపై ప్రతిఘటన ఉద్యమాలు జరగాలన్నారు క్యాలెండర్ ముద్రణపై పలువురు ప్రశంసలు చెప్పారని అన్నారుఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పి వి నిరంజన్ రెడ్డి, కార్యదర్శి సైకం మనోహర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వడిత్య కళ్యాణ్ నాయక్, డి వై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, కేవీపీఎస్ నగర అధ్యక్షులు ఎం దశరథ్. మాజీ ప్రెసిడెంట్లు ఎస్ రమేష్ రెడ్డి, అంబటి శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రావు, వాకర్స్ క్లబ్ సభ్యులు ఐ కిషన్ రావు, ఎం డి రఫీ ఖాన్, నిమ్మల రాజశేఖర్,రాజేశ్వర్, రఘురాం రెడ్డి, వీరయ్య, రమేష్. నగేష్, మోహన్, అశోక్, రవికుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## 5న దేశవ్యాప్త ఆందోళనలను విజయవంతం చేయాలి

**సైఫాబాద్, జనవరి 19 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 5న దేశవ్యాప్తంగా జరిగే నిరసన ఆందోళనల్లో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చింది. ఆదివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో రాష్ట్ర కార్యవర్గం సమావేశమైంది. ఈ సమావేశానికి ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.యూసఫ్ అధ్యక్షత వహించారు. దేశంలో బడా కార్పొరేట్ శక్తులు, మతోన్మాద శక్తుల అండదండలతో మూడోవసారి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం తన అహంకారపూరిత, పాశవిక, ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను కొనసాగించడాన్ని కార్యవర్గ సమావేశం తీవ్రంగా ఖండించింది. వచ్చే బడ్జెట్‌లో అసంఘటితరంగ కార్మికుల ప్రయోజనాల కోసం ఒక లక్ష కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేసింది. కేంద్రం తీసుకువచ్చిన 4 లెబర్‌కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 5న దేశవ్యాప్తంగా జరిగే ఆందోళనలలో యావత్ కార్మికవర్గం పాల్గొనాలని సమావేశం పిలుపునిచ్చింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయినా ఎన్నికల్లో ఇచ్చిన కొన్ని హామీలను అమలు పరచడానికి కృషి చేస్తున్నప్పటికి ముఖ్యంగా ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కారించడంలో విఫలం చెందిందని సమావేశం ఆరోపించింది. ఈ సమావేశంలో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా, ఉపాధ్యక్షులు ఉజ్జని రత్నాకర్‌రావు, బి.చంద్రయ్య, పి.ప్రేమ్‌పావని తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎం.డి.యూసఫ్

